17వ
సూర్య
నిత్య దినపత్రిక
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,24 జనవరి 2024

ఆదిత్య డిగ్రీ కళాశాలలో దేశభక్తి దినోత్సవం

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో దేశభక్తి దినోత్సవాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను తరిమి కొట్టవచ్చని నమ్మి అది ఆచరణలో పెట్టిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు పూలమాల వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైనా ఆ పదవికి రాజీనామా చేసి నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పోరు బాటలో నడిచిన మహనీయుడు , ఎందరో భారత వీరులకు మార్గదర్శకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. విద్యార్థులు నైతిక విలువలను పెంచుకుంటూ, క్రమశిక్షణగా ఉంటూ, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మహానుభావుల జయంతి వేడుకలు నిర్వహించడం, వారిని స్మరించడం మంచి సంప్రదాయమని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, దివాకర రావు,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛత మన బాధ్యత..

- గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వేణుగోపాలకృష్ణ
- ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయ రంగాన్ని ఎన్నుకోవడం జరిగింది
- సమస్యల శాశ్వత పరిష్కారం కోసం గుడ్ మార్నింగ్
- రాజమండ్రి 16వ వార్డు, బాలాజీ పేట, ఆదర్శనగర్‌లో పర్యటించిన మంత్రి
- మంత్రి వేణుగోపాల కృష్ణ

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛత మన అందరి బాధ్యతని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి మరియు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. స్వచ్ఛత మన బాధ్యత.. గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి మరియు రాజమండ్రి రూరల్‌నియోజకవర్గం కోఆర్డినేటర్‌శ్రీచెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణమంగళవారంఉదయంరాజమండ్రిరూరల్ నియోజక వర్గం రాజమండ్రి16వవార్డు, ఆదర్శనగర్, బాలాజీ పేట లో పర్యటించి పలు సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం నిమిత్తం అధికారులు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భముగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛత మన అందరి బాధ్యతని అన్నారు. రాజమండ్రి రూరల్ ప్రాంతంలోని ప్రతి వార్డును పరిశీలించి స్వచ్ఛతే లక్ష్యంగా పరిశుభ్రతకు సంబంధించి సమస్యల యొక్క శాశ్వత పరిష్కారం తెలుసుకోవడంతో పాటు తాత్కాలిక అవసరాలు తీర్చడం గుడ్ మార్నింగ్ ప్రధాన ఉద్దేశమనిమంత్రిఅన్నారు. గతంలో రాజమండ్రి ప్రాంతంలో సమస్యలు పరిష్కారము కొరకుగుడ్‌మార్నింగ్ కార్యక్రమా న్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాకు రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా అవకాశం కల్పించారన్నారు.

తాను ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయ రంగాన్ని ఎంచుకోవడం జరిగిందని పేర్కొన్నారు. (Service is god) "సేవ దేవుని"గా భావిస్తానని మంత్రి పేర్కొన్నారు. సమస్యలు ప్రతి కాలంలో ఉంటాయని వాటికి పరిష్కారం కనుగొని పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని మంత్రి అన్నారు. అందులో భాగంగానే నేడు గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పేదరికంలో ఉన్న బడుగు బలహీన వర్గ ప్రజలకు ఆర్థికంగా బలపడేందుకు సంక్షేమమనే ఔషధాన్ని మధ్యవర్తి ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు డిబిటి ద్వారాపంపిస్తూఆర్థిక చేయూత ను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈరోజు మున్సిపల్ కమిషనర్, స్థానిక నాయకులతో కలిసి ఆదర్శ్ నగర్ లోని ఒక వీధిలో ఉన్న పార్కు సంబంధించిన ఒక స్లమ్ సైట్ ను చూడడం జరిగిందని దాన్ని పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రజల ద్వారా ఎన్నుకోబడిన వ్యక్తులు ప్రజల మధ్యనే ఉండడం ద్వారా ప్రజా సమస్యలు తెలుస్తాయని వాటిని వేగవంతంగా పరిష్కరించేందుకుఅవకాశం ఉంటుందన్నారు. అందులో భాగంగానే నేడు గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామని మంత్రి తెలిపారు. సంస్కరణలో భాగంగానే సచివాలయ వ్యవస్థను రాష్ట్రంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. సంస్కర్త పాలుకుడైన తరువాత ప్రజలకు ఏ విధమైన మంచి చేయాలనే ఆలోచనతో ఆనాటి సంస్కర్తలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి వారిని ఆదర్శంగా తీసుకొని నేడు సీఎం జగన్మోహన్‌రెడ్డి సాగిస్తున్నా రన్నారు.రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించాలన్నారు. రూరల్ నియోజకవర్గ ప్రజలు ఏ కష్టం వచ్చినా సంకోసంలేకుండాతనకువివరిస్తేపరిష్కరించడం జరుగుతుందని మంత్రి వేణుగోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి బాలాజీ పేటలోని పలు డ్రైనేజీలను పరిశీలించి మురుగునీరు పారుదలయ్యే విధంగా శుభ్రం చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గడపగడపకు వెళ్లిప్రజాసమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌కే దినేష్ కుమార్, రాష్ట్ర గ్రీన్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్‌చైర్మన్‌చంద్రనాగేశ్వర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ఏ.వినూత్న, పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయ కాకినాడలో 'పరీక్ష పేచర్చ' పై పెయింటింగ్ కాంపిటిషన్

కాకినాడ,మేజర్న్యూస్ : భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ వారి ఆదేశాల మేరకు కేంద్రీయ విద్యాలయ కాకినాడలో పరీక్ష పేచర్చపై సోమవారం నాడుపెయింటింగ్ కాంపిటిషన్ ఘనంగా నిర్వహించ బడింది. కార్యక్రమంలో కాకినాడ పరిసర ప్రాంతాలలో గల వివిధ విద్యాలయాలకు సంబందించిన100మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపరీక్షలపైన భయం పోగొట్టుకోవడానికి సూచించినకొన్నివిషయాలనుఅనుసరించివిద్యార్థులు పెయింటింగ్‌లు వేశారు. న్యాయ నిర్ణేతలకమిటీ ఆ పెయింటింగ్‌లను పరిశీలించి 5 ఉత్తమ పెయింటింగ్‌లను ఎంపికచేసారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రమాణపత్రాలతోపాటు ప్రధాని నరేంద్ర మోడీ రచించిన ఎక్సమ్ వారియర్స్ అనేపుస్తకాన్ని అందించారు. విజేతలకు ప్రమాణపత్రాలతోపాటు బహుమతులను ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయం పెద్దాపురం, జెడ్.పి.హెచ్.ఎస్ సర్పవరం, జెడ్.పి.హెచ్.ఎస్ ఏ.పి.ఎస్.పి. కాకినాడ పబ్లిక్ స్కూల్, ఆశ్రమ పబ్లిక్ స్కూల్, అక్షర స్కూల్, లక్ష్య స్కూల్, శరణ్య కాన్సెప్ట్ స్కూల్, చైతన్య టెక్నో స్కూల్, లిటిల్ వుడ్ స్కూల్ మొదలైన విద్యాలయాలకు సంబందించిన 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా జెడ్.పి.హెచ్.ఎస్. సర్పవరం పెయింటింగ్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, నన్నయ విశ్వ విద్యాలయ ప్రొఫెసర్ రాధా మాధవి, రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ అఫ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ సంజయ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపాల్ బి.శేఖర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : కిల్కారి (చిన్నారి చిరునవ్వు) అవగా హన సదస్సు రంపచోడవరం ఐటీడీఏ మీటింగ్ హల్లో మంగళవారం ప్రారం భమైంది. ఈ ట్రైనింగ్ తరగతులు ఆశా కార్యకర్తలకు, ఎంఎల్‌హెచ్‌పి లు, ఆశా నోడల్ ఆఫీసర్ లకు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణి స్త్రీలు, బాలింతలకు వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ పద్ధతులకు సంబంధించిన సేవలు గురించి ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో లబ్ధిదారుల మొబైల్స్‌కు ఫోన్‌కాల్స్ ద్వారా సేవలు గుర్తు చేస్తూ లబ్ధి పొందే విధంగా సేవలు అందించడం జరుగుతుందని స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ మోహన్ వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఎడిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాశం ప్రారంభించడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలోని గంగవరం, పిడతమామిడి, చవిటిదిబ్బలు, ఎల్లవరం, రాజవొమ్మంగి, లాగరాయి పిహెచ్‌సి సిబ్బంది పాల్గొ న్నారు. రెండో రోజు బుధవారం ఈ కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ కె.పీటర్, హెచ్ఇ జాన్సీ, సిబ్బంది పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రతీ ఒక్క పశువుకు వేయించాలి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రతీ ఒక్క పశువుకు వేయించాలని ఆనూరు వెటర్నరి డాక్టర్ అన్నపూర్ణ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ జిల్లా పశు వైద్య శాఖాధికారుల ఆదేశాల మేరకు వెటర్నరి ఎడి తుమ్మల రామస్వామి సూచనల మేరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని పశువైద్యురాలు డా.అన్నపూర్ణ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలు పుతూ ఆనూరు వెటర్నరి పరిధిలో సుమారు 2300 గేదెలు, 800 ఆవులు ఉన్నాయని, ఇప్పటికి 70శాతం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగినట్లు ఆమె తెలిపారు. అలాగే వైయస్సార్ పశు భీమా పథకాన్ని పశు పోషకులు వినియోగించుకోవాలని ఆమె సూచించారు. పాడి పశువులు, గొర్రెలు, మేకలు ప్రమాదావశాత్తు మరణస్తే పశు పోషకులు ఆర్థికంగా నిలదోక్కుకునేందుకు ప్రభుత్వం వైయస్సార్ పశు భీమా పథకం ప్రవేశపెట్టిందని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు రైతు భరోసా కేంద్రాలు, పశు వైద్యశాలలలో సంప్రదించాలని ఆమె సూచించారు.

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

- ర్యాలిలో రక్తదానా శిబిరం
- పలు సేవాకార్యక్రమాల్లో పాల్గొన్న బండారు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్య దర్శి, యువ నాయకులు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు మం డల పరిధిలోని పలు గ్రామాల్లో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వ హించారు. ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో నారా లోకేష్ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి చెవ్వూరి సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు అభిమానులు రక్తదానం చేశారు. దివ్యాంగులకు దుప్పట్లు, పళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాగంగా రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం లోకేష్ పుట్టినరోజు సందర్భంగా బర్త్‌డే కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు, అమలాపురం పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షుడు చిలువూరి సతీష్‌రాజు, ర్యాలి గ్రామపార్టీ ప్రెసిడెంట్ మెర్ల నాగేశ్వరరావు, పెండెం వెంకన్న, బందెల ప్రసాద్, కందుల రాంబాబు, ఉండపల్లి చంద్రరావు, గూడేలా నాగేంద్ర, మండపాక సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠం ఆస్తులకు రిజిస్ట్రేషన్ బ్రేక్...

-ప్రభుత్వ నిషేధిత జాబితాలో గ్రామకంఠం
-అధికారులపై తీరుపై మండిపడుతున్న ప్రజలు

అనపర్తి,మేజర్న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా లోని, అన్ని మండలాల్లోని,గ్రామాలకు సంబంధించిన గ్రామకంఠం ఆస్తులను ప్రభుత్వ నిషేధిత జాబితాలో చేర్చడంతో ఆయా గ్రామాల గ్రామకంఠం పరిధిలోని ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఆ విషయం తెలుసుకున్న ప్రజలు తమ ఆస్తులు ప్రభుత్వ భూములాఅనిఆశ్చర్యానికి గురవుతున్నారు. పూర్వం ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వ ఆస్తులు, యితర నివాస గృహాలు, నివేశ్న స్థలాలు ఉన్నటువంటి ప్రాంతాన్ని గ్రామకంఠంగా ఏర్పాటు చేశారని రెవిన్యూ వ్యవస్థ పై అవగాహన ఉన్న నిపుణులు చెబుతున్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం గ్రామ కంఠం అంటే పోరంబోకు, ప్రభుత్వ భూమి అని కొన్నిచోట్ల నమోదు అయి ఉన్నవి. గతంలో కొన్ని ప్రాంతాల్లోని గ్రామకంఠ ఆస్తులను ప్రభుత్వ నిషేధిత జాబితాలో పొందుపరిచి రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేసిన విషయం తెలిసినదే. అయితే 2015 సంవత్సరంలో గ్రామ కంఠం ఆస్తులు ప్రభుత్వ ఆస్తులు కావని క్రయ విక్రయాలు జరుపుకోవచ్చని హైకోర్టు సూచించిన విషయం కూడా తెలిసినదే. అప్పటినుంచి ఇప్పటివరకు గ్రామకంఠ ఆస్తుల క్రయ, విక్రయాలు రిజిస్ట్రేషన్లు యధావిధిగా సాగాయి. ఇప్పుడు రెవిన్యూ తదితర సంబంధిత అధికారులు గ్రామకంఠ ఆస్తులను ప్రభుత్వ నిషేధిత జాబితాలో పొందుపరచడంతో రిజిస్ట్రేషన్ లో నిలిచిపోయాయి. ప్రభుత్వ అధికారుల తీరుపై ప్రజల మండిపడుతున్నారు. ప్రభుత్వ నిషేధిత జాబితా విడుదల చేసేటప్పుడు అయ్యా శాఖలకు సంబంధించిన అధికారులు ప్రధానంగా రెవిన్యూ అధికారులు, సర్వేర్లు వాటిపై అధ్యయనం చేసిన తర్వాత విడుదల చేయాలి గాని ఈ విధంగా ప్రజలకు ఇబ్బంది కలిగించే రీతిలో వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, ఇది అధికారుల నిర్లక్ష్యమా లేక ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నమా అర్థం కావడం లేదని ప్రజల వాపోతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో కొన్నివందలఎకరాల గ్రామకంఠం ఆస్తులు ఉన్నాయని, అయితే ఈ జిల్లాలో మాత్రమే గ్రామకంఠమస్తులు రిజిస్ట్రేషన్ లు నిలిచిపోయాయని, మిగిలిన జిల్లాలలో గ్రామకంఠం ఆస్తులు యధావిధిగా రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయని మన జిల్లాకే ఈ ప్రత్యేకత ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే రీసర్వేలో అనేక తప్పిదాలు జరిగి ప్రజల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రీ సర్వేలో అధికారులు చేసిన తప్పులను కూడా సవరించే అవకాశం కనిపించడం లేదని రీ సర్వేలో తప్పులు వల్ల కూడా కొన్ని రిజిస్ట్రేషన్ ఆగిపోయాయని, ఇప్పుడు గ్రామకంఠ ఆస్తులను కూడా ప్రభుత్వ నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలతోను, రైతులతోనూ ప్రభుత్వాధికారులు ఆడుకుంటున్నారని అనుకుంటున్నారు. రిజిస్ట్రేషన్ నిలిచిపోవడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడిందని, అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అనుకుంటున్నారు. గ్రామ కంటి ఆస్తులను ఎందుకు నిలుపుదల చేశారని రిజిస్ట్రేషన్లు నిమిత్తం వచ్చిన ప్రజలు సంబంధిత సబ్ రిజిస్ట్రార్లను ప్రశ్నించగా పై అధికారులు ఇచ్చిన ప్రభుత్వ నిషేధిత జాబితా ప్రకారమే మేము రిజిస్ట్రేషన్ చేయాలని ఇందులో మా వ్యక్తిగత నిర్ణయం ఏమీ లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామకంఠం ఆస్తులను ప్రభుత్వ నిషేధిత జాబితా నుండి తొలగించి రిజిస్ట్రేషన్లకు ఏ విధమైన ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

కాకినాడసిటీ, మేజర్న్యూస్ : మాజీ మేయర్ మరియు కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో కాకినాడ సంతచెరువు సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్దజాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు నున్న దొరబాబు, తెలుగుదేశం పార్టీ మత్స్యకార నాయకులు పెనుబోతు తాతరావు, మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల బున్నీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి గోవింద్, మాజీ కార్పొరేటర్ కమాడి దశరథ్, ముఖ్య అతిథులుగా హాజరై ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించి, ఆనంతరం కేక్ కట్ చేసి, సుమారు 500ల మందికి అన్నదానం చేయటమైనది.ఈ సందర్భంగా సుంకర పావని మాట్లాడుతూ కష్టంలో ఉన్న ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం కోసం, యువత భవిత కోసం యువగళ్ళం పాదయాత్రతో చరిత్ర సృష్టించి తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూర్చి, అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజల మన్ననలు పొందిన లోకేష్ పుట్టినరోజు నాయకులు కార్యకర్తలు నడుమ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరారు. నున్న దొరబాబు మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నారా లోకేష్ లాంటి యువనాయకుల చేతిలోనే ఉందని, లోకేష్ మరింత ఉన్నతమైన స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఎదగాలని కోరుకుంటున్నానన్నారు. పెనుబోతు తాతరావు మాట్లాడుతూ నందమూరి తారక రామరావు అభిమానిగా, ఈరోజు వారి మనుమడు నార లోకేష్ నాయకత్వంలో పనిచెయ్యటానికి ఎంతో గర్వంగా వుందని తాతరావు కొనియాడారు.ఈ కార్యక్రమంలో దవులూరి భద్రరావు, నామ విష్ణు, సుంకర శేఖర్, యాళ్ల రాజు, ముమ్మడి త్రిమూర్తులు, నామ రాజు,తోటాసతీష్,సురేష్, అప్పలరాజు, ఏసు బాబు, చల్ల పార్వతి, భ్రమరాంబ, లక్ష్మి, పాపాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంతో చర్చలు స్వఫలం కావడంతో విధుల్లో చేరిన అంగన్వాడీలు

పెరవలి, మేజర్ న్యూస్ : 45 రోజులపాటు 1, 10,000 మంది అంగన్వాడీలు కార్యకర్తల సమ్మె జనవరి 22వ తేదీ రాత్రి ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలమవ్వడంతో అంగన్వాడీల మెజార్టీ డిమాండ్లను కోరికలను ప్రభుత్వం అంగీకరించిందని తమపై పెట్టిన కేసులనుఉపస ంహరించుకోవడానికి ప్రభుత్వం అంగీకరించిందని దీంతో తమ సమ్మె విజయవంతమైనది అని భావించి సమ్మె విరమిస్తున్నామని పెరవలి సెక్టార్ అంగన్వాడీ నాయకులు తెలియజేశారు. జనవరి 23వ తేదీ మంగళవారం పెరవలి సెక్టార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు తమ సమ్మె విరమిస్తున్నట్లుగా సిడిపిఓ కు విరమణ పత్రం అందజేసి విధుల్లోకి జాయిన్ అయ్యారు. ఈ సమ్మె రాష్ట్రంలో ఉద్యోగులు కార్మికులు అంచవేతకు గురికాబడుతున్న వారికి ఎంతో స్ఫూర్తిదాయక కం అని పెరవలి అంగన్వాడి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు . పెరవలి సెక్టార్ కార్యాలయం వద్ద నిడదవోలు ఉండ్రాజవరం పెరవలి మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు ఆయాలు పూర్తిస్థాయిలో విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పెరవలి సెక్టార్ నాయకులు కృష్ణవేణి రామలక్ష్మి దుర్గ పుణ్యవతి దుర్గాలక్ష్మి కన్యాకుమారి నాగవేణి జ్యోతి విజయ విశాలి రాణి తదితరులు పాల్గొన్నారు అంగన్వాడీలు సమ్మె పూర్తయి విధుల్లోకి రావడం పట్ల పెరవలి మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు పిల్లల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజలకు చేరువలో రైతు బజారు

- తాజా కూరగాయలు, తక్కువ రేట్లుతో అందుబాటులో
- ఎస్టేట్ అధికారి తుమ్మల వెంకట్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ప్రజలకు చేరువలో తాజా కూరగాయలు, తక్కువ రేట్లుతో పెద్దాపురం పట్టణంలో స్థానిక కొత్త బస్టాండ్ వద్ద రైతు బజారు అందుబాటులో ఉందని, ఎస్టేట్ అధికారి తుమ్మల వెంకట్ తెలిపారు. ఒకప్పుడు తాజా కూరగాయల కోసం ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్ళి తెచ్చుకోవలసిన పరిస్థితి ఉండేదని, దీనితో సమయంతో పాటు డబ్బులను కూడా ఎక్కువ వెచ్చించాల్సిన పరిస్థితి ఉండేది. అలాంటి పరిస్థితి లేకుండా ప్రభు త్వం రైతు బజారును అందుబాటులోకి తీసుకువచ్చిందని, రైతు బజా ర్ నందు ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని వేళలా తెరిచి (బుధవారం సెలవు) ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు ప్రస్తుత రైతు బజార్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని, రైతు బజారు ఎస్టేట్ అధికారి తుమ్మల వెంకట్ తెలిపారు. అలాగే రైతు బజారు నందు ప్రభుత్వ రేట్లు పట్టికను ఏర్పాటు చేసి, కాకినాడ, దివిలి మార్కెట్ల రేట్ల పట్టిక ప్రకారం కూరగాయలను వినియోగదారులకు అమ్మేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, కూరగాయలతో పాటు బియ్యం, కందిపప్పు, తదితర ఆహార దినుసులు ప్రభుత్వ రేటు ప్రకారం అందుబాటులో ఉన్నాయని, కావున వినియోగదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకో వాలని ఎస్టేట్ అధికారి తుమ్మల వెంకట్ కోరారు. ఆయన వెంట ఎస్టేట్ గుమస్తా యాళ్ళ వాసు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతి యూనిట్‌ను ప్రారంభించిన ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్లు

పెద్దాపురం,మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం పాత పెద్దాపురం రోడ్డులోని మున్సిపల్ కమీషనర్ జె.సురేంద్ర ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి యూనిట్ కంప్యూటర్ ఎంబ్రాయిడరి వర్క్ కేంద్రాన్ని మంగళవారం పెద్దాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి స్వయం సహాయక సంఘ సభ్యులకు సుస్థిర జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంతో మున్సిపాల్టీలో జగనన్న అర్బన్ మార్కెట్, ఆహా క్యాంటిన్లు, జగనన్న డిమార్ట్, వైయస్సార్ ఆసరా, చేయూత, సున్నా వడ్డి, జగనన్న తోడు వంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రతీ మహిళ ఆర్థికంగా అభివుద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టారని కావున ప్రతీ ఒక్క మహిళా సభ్యురాలు ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మెప్మా సిఎంఎం భ్రమరాంబ తెలుపుతూ ప్రగతి యూనిట్‌కు సగటున రూ.2,10,000లు రుణం మంజూరు చేసి మెప్మా కార్యాచరణ చేపట్టిందని, దీనిలో భాగంగా శివజ్యోతి మహిళా సంఘ సభ్యురాలైన బళ్ల వరలక్ష్మీకి కంప్యూటర్ ఎంబ్రాయిడరీ యూనిట్ మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మెప్మా సిఓలు వి.ఉమాపార్వతి, ఎం.శ్రీదేవి, మరియు టిఎల్

కూనవరంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించిన టిడిపి

కూనవరం, మేజర్ న్యూస్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుక సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కోతులగుట్ట ప్రభుత్వ హస్పిటల్ లో మాజీ ఎంపి సొడే రామయ్య ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాష్ అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ సీనియర్ నాయకులు మాజీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డిపాటి ప్రసాద్ కో ఆప్షన్ సభ్యులు ఎండీ షరీఫ్, నోముల సత్యనారాయణ, భీష్మచారీ, మజీ సర్పంచ్ కట్టం సునీత, యువత తెల్లం సురేశ్, గిగా రామారావు, ముచ్చిక వీరాస్వామి, జోడే ముత్తయ్య, మడకం వీరబాబు, శీలం వెంకటేష్, కణితి నరసింహ రావు, కోవాసి సత్యం, వేర్పుల సురేశ్, పొట్టి చిన్న బాబులు పాల్గొన్నారు.

పల్లెల్లో సినిమా షూటింగ్

యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఉప్పాడ, కొత్తపల్లిలో గ్రామాలలో సినిమా సందడి నెలకొంది. మంగళవారం స్థానిక వీవీఎస్ విద్యాసంస్థల ప్రాంగణంలో యముడు చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. ఉప్పాడ, కొత్తపల్లి, కాకినాడ తదితర ప్రాంతాలలో యముడు షూటింగ్ చిత్రీకరణ చేయడం జరిగింది. జగన్నాథ పిక్చర్స్ ప్రొడ్యూసర్, డైరెక్టర్, హీరో ఆయన జగదీష్ మాట్లాడుతూ తాను హీరోగా నటిస్తున్న యముడు చిత్రంలో హీరోయిన్‌గా శ్రావణి, మరొక హీరో ఆకాష్, హీరోయిన్ అనూష రాజు నటిస్తున్నారన్నారు. ఈ చిత్రం గరుడ పురాణానికి సంబంధించినదని, మానవులు పుట్టినది మొదలు మరణించిన అనంతరం యమలోకంలో వారికి విధించే శిక్షల గురించి గరుడ పురాణంలో ఏ విధంగా ఉంటుందో దానిని చిత్రీకరించడం జరుగుతుందన్నారు. ఈ చిత్రీకరణకి గ్రామ ప్రజలు ఎంతగానో సహకరించారని చిత్ర యూనిట్ సభ్యులు తెలియజేశారు. ఈ చిత్రానికి ప్రొడక్షన్ మేనేజర్‌గా కొత్తపల్లి గ్రామానికి చెందిన గుండ్ర రామకృష్ణ వ్యవహరించారు.

- టిడిపి శ్రేణుల మధ్య ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు
- పేద ప్రజలకు దుస్తుల పంపిణీ చేసిన కృష్ణ కళ్యాణ్

జనహృదయ విజేత "నారా లోకేష్"

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : యువగళం పాదయాత్రతో ప్రజల సమస్యలు తెల్సుకుంటూ వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తూ భవిష్యత్తు గురించి విజన్ కలిగివున్న నాయకుడుగా, ప్రజల్లో జనహృదయ విజేతగా నారా లోకేష్ నిలిచారని టీడీపి నాయకులు కృష్ణ కళ్యాణ్ కొనియాడారు. కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణమూర్తి సూచనలతో వారి తనయుడు, యువ నాయకులు పిల్లి కృష్ణ కళ్యాణ్ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ వలసపాకల గ్రామంలోని తమ స్వగృహంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు పుట్టినరోజు వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ కళ్యాణ్ టీడీపి శ్రేణులతో కలసి కేక్ కట్ చేశారు.

అనంతరం నారా లోకేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్.. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, అక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ, యువగళం పాదయాత్రతో ప్రజలకు మరింత చేరువయ్యారని అన్నారు. భవిష్యత్ గురించి విజన్ కలిగి ఉన్న నాయకుడు నారా లోకేష్ బాబు అని కొనియాడారు. ఇక ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి లేక యువత, అలానే సరైన సదుపాయాలు లేక రైతులు, మహిళలు, రాష్ట్ర ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను తెలుసుకునేందుకు లోకేష్ పాదయాత్ర చేశారని, పాదయాత్రలో తెలుసుకున్న సమస్యలను టీడీపీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తారని తెలిపారు. నారా లోకేష్ జీవితంలో ఎప్పుడు ఆరోగ్యంగా, ఆనందంగా, మంచి ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు పిల్లి కృష్ణ కళ్యాణ్ తెలిపారు. అనంతరం సుమారు 200 మంది పేద ప్రజలకు దుస్తుల పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకటరాజు, మాజీ తెలుగు యువత అధ్యక్షులు బోళ్ల కృష్ణమోహన్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు మట్టా ప్రకాష్ గౌడ్, కాకినాడ జిల్లా టిఎన్‌టియుసి సెక్రటరీ తాతపూడి రామకృష్ణ, కాళ్ళ శ్రీను, గుబ్బల సత్తిబాబు, చొక్కా జగన్, మాత లక్ష్మణ్, మిరపల ప్రకాష్, పడమటి వీరబాబు, బొజ్జ భవానిసాంబశివరావు, చల్మాజీ, పిల్లి రామకృష్ణ, బాదం వరలక్ష్మి, కేసపోయిన ఏడుకొండలు, వాసంశెట్టి సత్తిబాబు, కింతాడ శేఖర్, మేడిశెట్టి ఏసు, పెంకె వీరబాబు, పిల్లి విజయ్ గోపాల్, చిల్లపల్లి గణపతి, సాయిబాబా, వాసంశెట్టి పోతురాజు, వాసంశెట్టి రాంబాబు, కొమిరిశెట్టి నర్సింగరావు, పంపన బుజ్జి, పెండెం గణేష్, గంజా రాంబాబు, మద్దూరి స్వామి, పేపకాయల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

అత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి హైదరాబాద్ పట్టణం మూసాపెట్‌కి చెందిన యర్రం శెట్టి పూర్ణ రవికాంత్, దుర్గా లక్ష్మీ దంపతులు రూ.51,116 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. చైర్మన్ రుద్దరాజు రమేష్‌రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణ రాజు,కమిటీసభ్యులు,సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

తప్పిపోయిన బాలుడి ఆచూకీ లభ్యం

- తల్లిదండ్రులకు చేర్చిన పోలీసులు

అనపర్తి, మేజర్ న్యూస్ : సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని అనపర్తి గ్రామదేవత వీరులమ్మ వారికి జరిగిన జాతర తీర్థ మహోత్సవ కార్యక్రమాల్లో 11 సంవత్సరంలో వయసు కలిగిన పటాన్ సమీర్ అను బాలుడు తప్పిపోవడం జరిగింది. బాలుడు తల్లిదండ్రులు సంబంధిత అనపర్తి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మిస్సింగ్ కేసును పోలీసులు చేదించారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి జగదీష్, ఈస్ట్ జోన్ డి.ఎస్.పి ఎం కిషోర్ కుమార్ వార్ల సూచనల మేరకు అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శివ గణేష్ ఆధ్వర్యంలో అనపర్తి సబ్ ఇన్స్పెక్టర్ కె రామారావు తూర్పుగోదావరిజిల్లా, ఈస్ట్ జోన్, అనపర్తి పోలీసు స్టేషన్ పరిధిలో వీరుళ్ళమ్మ జాతరలో తప్పిపోయిన బాలుడను వెతుకుటకు గాను వారి యొక్క సిబ్బందిని 2 బృందాలుగా ఏర్పాటు చేసి, బాలుడిని విజయనగరం జిల్లా, ధర్మపురిలో ట్రేస్ చేసి బాలుని తల్లితండ్రులకు అప్పగించడం జరిగింది. బాలుడు తప్పిపోయిన మూడు రోజుల్లోపే పోలీసులు బాలుడిని వెతికి అతని తల్లిదండ్రులకు అప్పగించడంతో బాలుని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కేసు లో బాలుడినిట్రేస్ చేయుటలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బంది పి.శ్రీనివాస్,జి.తమ్మారావు,పీ.దుర్గాప్రసాద్,కే.సురేష్, కళ్యాణి, సుధాకర్ గౌడ్ లను, ఇతర పోలీసు అధికారులను డి.ఎస్.పిఅభినందించానారు.చిన్న పిల్లల విషయంలో తల్లిదండ్రులు వారి యొక్క ఇష్టా ఇష్టాలను పరిగణలోకి తీసుకొని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలతో కొంత సమయం గడపాలని ప్రతిక్షణం వారి యొక్క నడవడికను గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కాకినాడ రూరల్‌లో లోకేష్ పుట్టినరోజు వేడుకలు

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్ స్పందన ఫంక్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కటకం శెట్టి ప్రభాకర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, మహిళలకు, వృద్ధులకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ పార్లమెంట్ అధ్యక్షులు జ్యోతుల నవీన్, కాకినాడ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, టి.డి.పి. నాయకులు పెరబత్తుల రాజశేఖర్, జనసేన రాష్ట్ర పీఏసీ సభ్యులు రూరల్ ఇంఛార్జి పంతం నానాజీ, టి.డి.పి. కాకినాడ రూరల్, కరప మండలాల అధ్యక్షులు దేవు వెంకన్న, సీతయ్య దొర హాజరయ్యారు. భారీ కేక్ కట్ చేసి లోకేష్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వేద పండితులతో మంత్రోచ్ఛారణలు, ఫాస్టర్, ముస్లిం మత పెద్దలతో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మహిళలకు వృద్ధులకు చీరలు, ఆటో యూనియన్ కార్మికులకు ఖాకీ యూనిఫాం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కటకం శెట్టి ప్రభాకర్ మాట్లాడుతూ లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా యువత స్వచందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్నారని, విమర్శలు స్థాయి నుండి విజయకేతనం ఎగురవేసే స్థాయికి నారా లోకేష్ ఎదిగారని, టి.డి.పి.-జనసేన పొత్తుతో రాబోయే ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజాసమస్యలపై లోకేష్ చేపట్టిన పాదయాత్రతో లోకేష్‌కి ప్రజల్లో ఆదరణ పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి. నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, మండల అధ్యక్షులు సీతయ్య దొర, నురుకుర్తి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు పుల్ల శ్రీరాములు, వీరబాబు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : పి.గన్నవరంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద టీడీపీ నాయకులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు సమకూర్చిన పండ్లు, బ్రెడ్డు, బిస్కెట్ ప్యాకెట్లను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, పి.గన్నవరం గ్రామ సర్పంచ్ బొండాడ నాగమణి ఆరోగ్య కేంద్రం లోని రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి సంసాని పెద్దిరాజు, టిడిపి మండల అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి ఈశ్వర్, నాయకులు రుద్ర గంగారావు, తమ్మన ప్రసాద్, పరమట సత్యనారాయణ,చీకట్ల రామకృష్ణ, బొరుసు శేఖర్ పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణులు పాదయాత్ర

- నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమం
- చింతలూరు నుండి వాడపల్లి వరకు చింతలూరు గ్రామస్తుల పాదయాత్ర
- మద్దతు తెలిపి స్వాగతం పలికిన సత్యానందరావు

అత్రేయపురం, మేజర్ న్యూస్ తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజుని పురస్కరించుకుని చింతలూరు గ్రామ నాయకులు మరియు తెలుగు యువత ఆధ్వర్యంలో ఆలమూరు మండలం చింతలూరు గ్రామ దేవత నూకాంబికా అమ్మవారి ఆలయం నుండి అత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసి యున్న కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి దేవస్థానం వరకూ మంగళవారం 15 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టారు. వీరికి రావులపాలెం అభయాంజనేయ ఆలయ సమీపంలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు పార్టీ శ్రేణులతో కలసి మద్దతు తెలిపి స్వాగతం పలికారు. పాదయత్రలో పాల్గొన్న టీడీపి నాయకులకు, కార్యకర్తలకు సంఘీభావంగా కొంతమేర నడచి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువనాయకుడు లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అభిమానంతో పాదయాత్రచేపట్టడం అభినందనీయం అన్నారు. కార్యకర్తల కోరిక మేరకు చింతలూరు నూకాంబిక, కలియుగ దైవంఆశీస్సులతో రాష్ట్రంలోను కొత్తపేట నియోజకవర్గంలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన పెంచుకోండి

- కార్పొరేషన్ కమిషనర్ నాగ నరసింహారావు సూచన
- కాకినాడలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

కాకినాడ, మేజర్ న్యూస్ : పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలు అవగాహన చేసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్. నాగ నరసింహారావు సూచించారు. స్థానిక రెవెన్యూ కాలనీ పార్క్, గుడారిగుంట ప్రాంతాల్లో మంగళవారం జరిగిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం స్వనిధి, ముద్ర, ఉజ్వల యోజన వంటి ఎన్నో పథకాలను కేంద్రం అమలు చేస్తోందన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులు పథకాలను వినియోగించుకొని ప్రయోజనం పొందాలని కమిషనర్ సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను మొబైల్ వాహనం ద్వారా ప్రజలకు వివరించారు. అభివృద్ధికి పునరంకితమవుతామని అక్కడకు విచ్చేసిన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్, బిజెపి నాయకులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, గట్టి సత్యనారాయణ, ఆర్.వెంకటేశ్వరరావు, పలువురు లబ్ధిదారులు హాజరయ్యారు.

25న నేషనల్ ఓటర్స్ డే

- కాకినాడలో అవగాహనా ర్యాలీ, సమావేశం
- హాజరుకానున్న కలెక్టర్, జేసి,ఎస్పి - ఈఆర్వో నాగ నరసింహారావు వెల్లడి

కాకినాడ, మేజర్ న్యూస్ : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిఒక్కరూ ఓటు హక్కు పొందాలి- వినియోగించుకోవాలి అనే నినాదంతో ఈనెల 25వ తేదీన కాకినాడలో ర్యాలీ, సమావేశం నిర్వహిస్తున్నట్లు కాకినాడ సిటీ నియోజకవర్గం ఈఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్. నాగ నరసింహారావు చెప్పారు. కార్యక్రమం ఏర్పాట్లపై ఏఈఆర్వోలు, నగరపాలక సంస్థ అధికారులు, వివిధ సేవా సంస్థల ప్రతినిధులతో మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఓటు విలువ తెలియజెప్పడం, 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందడంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పి.ఆర్. ప్రభుత్వ కళాశాల నుంచి స్మార్ట్ సిటీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం స్మార్ట్ సిటీలో సమావేశం జరుగుతుందని చెప్పారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ కృత్తికా శుక్లా, జేసి ఇలాక్కియా, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, ఇతర అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు, విద్యార్థులు హాజరవుతారన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యవంతం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమ నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆయన అధికారులకు సూచనలు ఇచ్చారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఏసిపి నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఏఈఆర్వోలు కే.సి.హెచ్. దొర, మురళీకృష్ణ, జాన్ బాబు, వరహాలయ్య, యూనివర్సిటీ ఆఫ్ డెమొక్రసి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ జి.అబ్బయ్య, పలువురు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలకు రూ.1200 కోట్ల మేర లబ్ధి

కాకినాడ, మేజర్ న్యూస్ : వైఎస్సార్ ఆసరా పథకం కింద ఇప్పటివరకు నాలుగు విడతల్లో దాదాపుగా రూ.1200 కోట్ల మేర స్వయం సహాయక సంఘాల మహిళలకు లబ్ధి చేకూరినట్లు జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా పేర్కొన్నారు.

2019, ఏప్రిల్ 11 నాటికి పొదుపు సంఘాల బ్యాంకు రుణాల మొత్తం సొమ్మును నాలుగు విడతల్లో అందించే వైఎస్సార్ ఆసరా నాల్గో విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం అనంతపురం జిల్లా, ఉరవకొండలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వర్చువల్‌గా కాకినాడ కలెక్టరేట్ నుంచి శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి..అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కార్యక్రమానికి హాజరైన స్వయం సహాయక సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా మెగా చెక్ ను అందించారు.

నాల్గో విడతలో 37,525 గ్రూపులకు రూ. 300.47 కోట్ల లబ్ధి: కలెక్టర్ కృతికా శుక్లా

వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మహిళా సాధికారత మరింత మెరుగుపడుతుందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోగతికి దోహదపడుతుందని ఆమె తెలిపారు. వైఎస్సార్ ఆసరా పథకం నాల్గవ విడత కింద కాకినాడ జిల్లాలో 3,67,071 పొదుపు సంఘాల మహిళలకు రూ.300.47 కోట్ల మేర లబ్ధి జరుగుతోందన్నారు. దీని ద్వారా మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు తోడ్పాటు అందించడంతోపాటు తమ వ్యాపారాలను వృద్ధి చేసుకునేందుకు సహాయపడుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు.కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్వో, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన

- ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు - వైకాపాను వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్న పలువురు

ఎటపాక, మేజర్ న్యూస్ : స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో పురుషోత్తపట్నం గ్రామంలో మంగళవారం రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్, టీడీపీ ఉపాధ్యక్షులు చేకూరి సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు చేకూరి వెంకట రమేష్, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షులు విజ్జగిరి రవి తేజ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి టీడీపీలోకి నలుగురు వార్డ్ మెంబర్లు, పలువురు వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు టిడిపిలో చేరినారు.
మంగళవారం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ ను కట్ చేసి, పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నుండి టిడిపిలోకి నలుగురు వార్డు మెంబర్లు మరియు ముఖ్య వైఎస్ఆర్సిపి నాయకులు టిడిపిలో చేరారు, వారికి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంఛార్జి, వంతల రాజేశ్వరి, టీడీపీ రాష్ట్ర మాజీ రైతు అధ్యక్షులు తాళ్లూరి పంచాక్షరయ్య, తెలంగాణ టి.ఎన్.టి.యు.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు జె.ఎస్.నగేష్, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు విజ్జగిరి రవితేజ, తెలుగు యువత అధ్యక్షులు నాలజాల మధు, లంక హరిబాబు, మాజీ ఎంపీపీ రావి మాధవరావు, మండల ఉపాధ్యక్షులు చేకూరి సత్యనారాయణ, క్లస్టర్ ఇంఛార్జి మచినెని రాజేష్, సురేష్ గౌడ్ సున్నం వెంకటరమణ, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, బీసీ సెల్ నాయకులు మురళి, టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, చక్ర నాయక్, ఎంపీటీసీ మాజీ సూర్యనారాయణ చౌదరి, ఎస్సి సెల్ పసుపులేటి రాంబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు చేకూరి వెంకట రమేష్, ఉపాధ్యక్షులు గార్లపాటి శ్రీనివాసరావు, కార్యదర్శి చింగిరెడ్డి వెంకటరెడ్డి తదితర గ్రామ కమిటీ నాయకులు, మహిళలు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

సేవా కార్యక్రమాల్లో టీడీపీ ముందంజ

దేవరపల్లి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని గోపాలపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం గౌరీపట్నంలో స్థానిక ఐశ్వర్య సాయిబాబా కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరానికి చెందిన ధన్వంతరి వాలంటరీ బ్లడ్ సెంటర్ సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆంధ్రు అనిల్, గన్నమని హరికృష్ణ, పెన్మత్స సుబ్బరాజు,కొఠారు ధ్రువకాంత్, యలమాటి శ్రీనివాసరావు, మెంటిమి అమరావతి, ఉప్పులూరి రాంబాబు, కంటిపూడి సుబ్బారావు, నూతంగి దొరబాబు, నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దొరబాబుచే సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత..

సామర్లకోట, మేజర్ న్యూస్ : పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా ఐదు కుటుంబాలకు ఆ కుటుంబ సభ్యుల వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 7,68,500 ల చెక్కులను పెద్దాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి ధవులూరి దొరబాబు అందజేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణానికి చెందిన చిమ్మ శ్రీనివాస్ కుటుంబానికి రూ. 60,000, మట్టపల్లి రమేష్ బాబు కుటుంబానికి రూ. 2,50,000 లు, సామర్లకోట మండలం చంద్రపాలెం గ్రామానికి చెందిన దేగల శ్రీను కుటుంబానికి రూ. 68,500లు, హుస్సేన్ పురం గ్రామానికి చెందిన పుప్పాల శ్రీను కుటుంబానికి రూ. 1,90,000 లు, పెద్దాపురం పట్టణం తలుపులమ్మ కాలనీకి చెందిన కుప్పల పుష్ప సాయి అంబిక కుటుంబానికి రూ. 2 లక్షల చొప్పున చెక్కులను ఇన్చార్జి దొరబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి దొరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య సేవలు కోసం ఖర్చు పెట్టుకోలేని పేద కుటుంబాలను ఆదుకుంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు సహాయ నిధి నుంచి వైద్య సేవలకు కేటాయించి కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు. విద్య వైద్యానికి గ్రామాభివృద్ధికి పెద్దపీట వేస్తూ జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని, ఆయన సంక్షేమ కార్యక్రమాలను రానున్న కాలంలోనూ పొందే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు ఊబా

నల్లమిల్లి ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు

అనపర్తి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి గ్రామంలో జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కేక్ కటింగ్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రలను నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ అన్నింటినీ జయించుకుని లోకేష్ పాదయాత్ర చేశారని, రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని, పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేతాజీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళి

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామంలో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ నీలపాల సత్యనారాయణ నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ నేడు అధికార పరాక్రమ్ దివస్ అని పిలుస్తారని ఒక ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పుట్టిన రోజు అని ప్రతి ఒక్కరూ ఆయన జీవిత విశేషాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు టేకుమూడి వెంకన్న తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

జిల్లాలో నాలుగు విడతల్లో 32,560 సంఘాలలోని 3,18,930 మంది సభ్యులకు రూ.11.07 కోట్ల లబ్ధి

– రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్, మేడపాటి షర్మిలా రెడ్డి, జేసీ తేజ్ భరత్

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : జిల్లాలో వైఎస్సార్ ఆసరా పథకం నాల్గవ విడత కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళల పొదుపు సంఘాల మహిళల ఖాతాలకుజిల్లాలో 32,560 సంఘాలలోని మహిళా సభ్యులకు సభ్యులకు రూ.2 కోట్ల 77 లక్షలు నేరుగా నగదు బదలీ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జమ చేసారని రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్, మేడపాటి షర్మిలా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి హాజరు కాగా, స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్, మేడపాటి షర్మిలా రెడ్డి, జేసీ తేజ్ భరత్, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్, మేడపాటి షర్మిలా రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా పథకం కింద గత నాలుగు విడతలలో కలిపి ఇప్పటి వరకు జిల్లాలో 32,560 సంఘాలలోని 3,18,930 మంది సభ్యులకు రూ.11.07 కోట్ల మేర లబ్దిని చేకూరడం జరిగిందని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ మరియు

పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వంఈపథకాన్నితీసుకొనిరావడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా పథకం కింద తొలి మూడు విడతల్లో 32,560 గ్రూపులకు రూ. 830.61 కోట్లు జమ చేశామన్నారు. ప్రస్తుతం నాల్గవ విడతగా 276. 89 కోట్లను మహిళా లబ్దిదారుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. మహిళల స్వయం ఆర్థిక ప్రతి పత్తిని సాధించేందుకు సుస్థిరమైన ఆదాయం కల్పినే ధ్యేయంగా చేయూత నిస్తున్నామన్నారు. వ్యాపార మరియు జీవనోపాధి అవకాశాలకు వారి ఆర్థిక అభివృద్ధి వైఎస్సార్ ఆసరా ఎంతో దోహద పడుతుందని తేజ్ భరత్ పేర్కొన్నారు.

–లబ్దిదారులు మాటల్లో .. ధవలేశ్వరం సాయి పల్లవి గ్రూప్ నకు చెందిన గంటి విజయ కుమారి మాట్లాడుతూ వైయస్ఆర్ ఆసరా కింద రూ.3,69,000 వేలు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. జగనన్న నవరత్నాలు కింద ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చా రన్నారు. మా కుటుంబంలో నే ఆరు పథకాలు అందుకున్నామని, మా అమ్మకు చేయూత కింద ఏడాది కి రు.18750 చొప్పున, మా అమ్మకు ఆరోగ్యశ్రీ ద్వార కాలికి ఆపరేషన్స్, మా తండ్రికి వైయస్ఆర్ పెన్షన్ కానుక, మా ఆయనకి వాహన మిత్ర కింద ఏడాదికి రూ.10 వేలు, మా పిల్లలకి అమ్మఒడి, విద్యా దీవెన అందయన్నారు. పందులపర్రు గ్రామం, నిడదవోలు మండలం,కాలాబత్తుల సుజాత, గోకవరం మండలం, వెంకటాపురం గ్రామం కి చెందిన టీ సత్యవతి వారి అభిప్రాయాలను వ్యక్త పరుస్తూ మహిళా పక్ష పాతిగా జ గనన్న అన్ని పథకాల్లో మహిళలకు పెద్ద పీట వేయడం ద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం చెందుతున్నాయన్నారు. సంక్షేమంతో పాటు ఆరోగ్యానికి కూడా సీయం జగనన్న పెద్ద పీట వేస్తు అన్ని విధాల ఒక అన్నలా ఆదుకుంటున్నారన వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ ఎన్వీవీ మూర్తి, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ కలబత్తుల సుజాత, సెక్రటరీ తుర్రం సత్యవతి ఇతర స్వయం సహాయక సంఘ మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో అపరిశుభ్ర మంచినీళ్లు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : కుళాయి నీటి ద్వారా పురుగులు నాచు కట్టిన నీరు విడుదల మండల కేంద్రమైన గొల్లప్రోలు నగర పంచాయతీ రాయవరం రోడ్డులో వాటర్ ప్లాంట్ నుండి ఇంటింటా కులాలకు విడుదల చేసే మంచినీళ్లు అపరశుభ్రతగా ఉన్నాయని పలువురు స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధి పెద్ద వీధి దళితవాడలకు కుళాయిల ద్వారా విడుదల చేసే మంచినీళ్లు రంగు మారి బిందుల్లోనూ వాటర్ డబ్బా ల్లోనూ నాస్ పేరుకుపోయి మంచినీళ్లు వైపు చూడాలంటేనే ప్రజలు బింబెలెక్కిపోతున్నారు. దీనిపై వాటర్ ప్లాంట్ ఇంజనీరింగ్ అధికారి ఏఈ ప్రభాకర్ రావు దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం మాత్రం శూన్య మంటున్నారు. గొల్లప్రోలు నగరానికి తాటిపర్తి విలేజ్ నుండి వాటర్ సప్లై సక్రమంగా జరుగుతున్న వాటర్ ప్లాంట్ సిబ్బంది కొత్తు ఏసు బాబు నిర్లక్ష్యం కారణంగా కుళాయిల ద్వారా ప్రజలకు అపరశుభ్రత మంచినీళ్లు విడుదలవుతున్నాయని వాటర్ ప్లాంట్ వర్గాల నుండి వినిపిస్తున్న మాట పంట కాలములో నీరు కుళాయిలకు విడుదల చేస్తే ప్రజలు రోగాల బారిన పడతారని మిగిలిన సిబ్బంది హెచ్చరిం చిన ఏసుబాబు ఇతర ప్రాంతాలకు మున్సిపాలిటీ వర్కులకు ట్రాక్టర్లు ట్యాంకర్ల ద్వారా తరలించేందుకు నీటి ఎద్దడి లేకుండా అప్రశుభ్రత నీరు తాటిపర్తి బోరు ద్వారా విడుదలవే మంచినీళ్లు కలిపి ఎటువంటి ఫిల్టర్ చేయకుండా కుళాయిల ద్వారా విడుదల చేస్తున్నారన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి దీనిపై గొల్లప్రోలు నగర పంచాయతీ కమిషనర్ దృష్టి నిలిపి పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు విడుదల చేసి ప్రజలను రోగాల నుండి కాపాడే విధంగా వాటర్ ప్లాంట్ లో అన్ని తానై వ్యవహరిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఏసుబాబు సిబ్బందిపై చర్యలు చేపట్టాలని ప్రజలు కమిషనర్ సత్యనారాయణని డిమాండ్ చేశారు.

అంగన్వాడీలు విధుల్లోకి చేరుతున్నట్లు సిడిపిఓకు ధ్రువ పత్రాలు అందజేత

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి ఐసీడీస్ సెక్టార్ పరిధిలోని పనిచేస్తున్న అంగన్వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ మంగళవారం సాయంత్రం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఓ దేవమణి కి విధుల్లోకి చేరుతున్నట్లు ధ్రువ పత్రాలు అందజేశారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఐసిడిఎస్ కార్యాలయం వరకు అంగన్వాడీలు ర్యాలీగా బయలుదేరి ధ్రువ పత్రాలు అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటి అనుబంధం ఆధ్వర్యంలో గత 42 రోజులుగా సమ్మె చేపట్టిన అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు హామీ ఇవ్వడంతో అంగన్వాడీలు విధుల్లో చేరుతున్నట్లు తెలియజేశారు..,తమ సమస్యలు పరిష్కారం కోసం ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు సిద్ధపడాలని సిఐటియు జిల్లా నాయకులు పి రామ రాజు గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కె జగన్నా థం,కె సూరిబాబు, టి.శ్రీను అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కె వెంకటలక్ష్మి,సిహెచ్ కుమారి, ఎల్ సత్యవతి, రాజేశ్వరి, భవాని, రాధ, వీరలక్ష్మి, చిన్నమ్మలు, మంగ, రమణి, సుందరమ్మ పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో ఇద్దరు అవినీతి అధికారులు

కాకినాడ,మేజర్న్యూస్ : కాకి నాడ నీటిపారుదల శాఖకు చెందిన ఇద్దరు ఇంజనీర్లను రాజమండ్రి ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నీటిపారుదల శాఖ లంచాలకు ప్రా మాణిక పేరు ఉంది, లంచాలు లేకుండా పనులు పూర్తికావు, తాజాగా ఇద్దరు అవినీతి అధికారులు రెడ్ హ్యాండెడ్గా ఏసీబీ అధికారులకు చిక్కారు. వివరాలు ఇలా ఉన్నాయి..రామచంద్రపురం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, నీటి పారుదలశాఖలో హెల్పర్గా పనిచేసిన పలివెల త్రిమూర్తులు సగం జీతం మంజూరు చేయాలని గత 4 నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడు. అయితే చేతిలో లంచం పడకుండా జీతం మంజూరుకు అధికారులు అంగీకరించక పోతుండటంతో, వారి డిమాండ్ను చెల్లించలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. దాంతో ఏసీబీ అధికారులు పకడ్బంధీగా ప్రణాళిక రచించడంతో.. అవినీతి అధికారులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కాకినాడ (డ్రెయిన్స్)కి చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు జూనియర్ అసిస్టెంట్లు రెడ్ హ్యాండెడ్గా ట్రాప్ అయ్యారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఏడుకొండలు మరియు జూనియర్ అసిస్టెంట్ కొల్లాటి స్వామిలను రూ.16 వేలు లంచం తీసుకుం టుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. లంచం మొత్తం రూ.16 వేలలో ఈఈ రూ.12 వేలు, జేఏ రూ.4 వేలు గా ఏసీబీ అధికారులు గుర్తించగా, ఇద్దరూ రెడ్ హ్యాండెడ్గా తమ కార్యాలయంలో చిక్కుకున్నారని ఏసీబీ తెలిపింది. వారికి రసాయన పరీక్షలు నిర్వహించి రుజువు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఎసిబి డీఎస్పీ శ్రీహరి రాజు తన సిబ్బందితో కలిసి ట్రాప్లు నిర్వహించారు.

హోటళ్లలో డొమెస్టిక్ సిలిండర్ల స్వాధీనం..

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : డోమెస్టిక్(గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరగుతుందని ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎ.సురేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎ.సురేష్ బాబు ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు తూర్పు గోదావరి జిల్లాలోని రాజానగరం మండల ంలోని రెస్టారెంట్ & కర్రీ పాయింట్ల పై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజానగరం గ్రామములోని మార్కెట్ రోడ్లో గల అమృత రెస్టారెంట్ & కర్రీ పాయింట్ నందు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లను వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుచున్నారన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా సదరు హోటల్ నందు 5 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లను గుర్తించామ న్నారు. సదరు డోమెస్టిక్(గృహ) సిలిండర్లను వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుట కారణముగా ఎమ్ఎస్ఓ 5 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లను స్వాధినపర్చుకొని హోటల్ అమృత రెస్టారెంట్ & కర్రీ పాయింట్ ఓనర్ అయ్యిన పామర్తి రమేష్ పై సరఫరా & పంపిణీ నియంత్రణ ఆర్డర్ 2000 క్రింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భముగా ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ &ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎ. సురేష్ బాబు మాట్లాడుతూ డోమెస్టిక (గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపర మైన చర్యలు తీసుకుంటామన్నారు.నిఖిలల్లో కార్యాలయ సబ్–ఇన్స్పె క్టర్ జగన్నాధరెడ్డి, డి.సి.టి.ఓ షబ్బీర్,హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్ లోవరాజురెవెన్యూ, అధికారులు పాల్గొన్నారు.

కాకినాడ సిటీలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

– కేక్ కట్ చేసిన వనమాడి మరియు చిక్కాల

కాకినాడ, మేజర్ న్యూస్ : వైసిపి ప్రభుత్వ అవినీతి అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర నిర్వహించి యువత, మహిళలు, కర్షక, కార్మికులకు భరోసా కల్పిస్తూ, బడుగు బలహీన వర్గాలకు చేదోడుగా నిలిచి అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరుస్తూ 226 రోజులు, 3,132 కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజలకు అండగా నిలబడడం జరిగిందని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, శాసనమండలి మాజీ సభ్యులు చిక్కాల రామచంద్రరావు పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం రథసారథి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చిక్కాల రామచందర్రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ నారా లోకేష్ బాబు రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకోవడం జరిగిందని, పార్టీలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటూ ముందుకు వెళ్తున్నారని, నేటితరం రాజకీయ నాయకులకు, యువతకు లోకేష్ పోరాట స్ఫూర్తి ఒక దిక్సూచిగా అని తెలిపారు. కొండబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భావితరాల యువ నాయకుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అని, లోకేష్ తండ్రికి తగ్గ తనయుడుగా రాజకీయాల్లో రాణిస్తూ, ప్రజా సమస్యలపై పోరాడుతూ యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను శోధిస్తూ, కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించిన నారా లోకేశ్ అభినందనీయుడని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, రూరల్ నాయకులు పేరాబత్తుల రాజశేఖర్, నులుకుర్తి వెంకటేశ్వరరావు, గదుల సాయిబాబా, ఎస్.కె. రహీమ్, దండుప్రోలు నాగబాబు, ఎం.ఎ. ఖాన్, పలివెలి రవి, తుమ్మల రమేష్, గుజ్జు బాబు, మీసాల సునీత, గుత్తుల రమణ, ఎం.డి జిలాని, గాది శివరామకృష్ణ, ఎరిపిల్లి రాము, మల్లాడి గంగాధరం, గురుసు దుర్గారావు, వీరంరెడ్డి వెంకటలక్ష్మి, చోడిపిల్లి సతీష్, జొన్నాడ వెంకటరమణ, బండి నరేంద్ర, అశోక్, వాసిరెడ్డి చిట్టిబాబు, ఆరదాడి శివ, సంఘాని నాగూర్, రెడ్డనం సత్తిబాబు, అమలకంటి బలరాం, పొంగా బుజ్జి, గోపిశెట్టి బోరయ్య, గుమ్మల వెంకటేశ్వరరావు, పిన్నమరెడ్డి బుజ్జి, నెల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వెనకడుగు వేసేది లేదు -నల్లమిల్లి

బిక్కవోలు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగా అనేక అక్రమ కేసులను పెట్టడం జరుగుతుందని, ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వెనకడుగు వేసే ప్రసక్తి లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు వైస్సార్సీపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన పరిపాలన, అరాచక పాలన పై నిరసన కార్యక్రమాలు చేస్తూ, అక్రమంగా ఏదైతే జీవో లను ఆ రోజు భోగి మంటలలో జీవో ప్రతులను కానీ, ఇతర వారు ఏదైతే లోగోలను దగ్ధం చేయమని భోగి మంటలలో వేసి నిరసన తెలియచేయమని పిలుపునివ్వడం జరిగిందని సాక్షాత్తు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారని, దానిలో భాగంగా ఆరోజు రంగాపురం గ్రామం, ఇల్లపల్లి గ్రామంలో మేము పాల్గొన్నడం జరిగిందని అన్నారు. దానికి ఇల్లపల్లి గ్రామ సర్పంచ్ భద్రం ఇచ్చిన కంప్లైంట్ పై పోలీసులు నాపైన, ఇల్లపల్లి గ్రామ నాయకుల 13 మంది పైన కేసులు నమోదు చేయడం జరిగిందని, అదే విధంగా గండికోట వీరభద్రరావు ఇచ్చిన కంప్లైంట్ మేరకు ఇక్కడ కూడా 15 మందిపైన కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈవేళ ఎఫ్ ఐ ఆర్ వేసి నాకు 41 నోటీస్ లు అందచేయడం జరిగిందని, జగన్మోహన్ రెడ్డి చిత్ర పటాన్ని భోగి మంటలలో వేసి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని, దానిపై ఈవేళ రెండు కేసులలో దాదాపుగా 30మంది పై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. అనపర్తి లో చంద్రబాబు నాయుడు దిష్టి బొమ్మను సాక్షాత్తు ఎస్సై ఉమామహేశ్వరరావు సమక్షంలో దగ్ధం చేయడం జరిగిందని, దానిపైన నేను కంప్లైంట్ ఇచ్చినప్పటికీ ఇంతవరకు కేసు నమోదు చేయలేదని, ఇదే లొల్ల భద్రం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన వారం రోజులలోపు దళితులపైన దాడి చేశారని, ఇవాల్టీ వరకు ఆయనపై కేసులు నమోదు చేసి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇంకా మిగిలింది 80 రోజులు మాత్రమే ఈ 80 రోజులు మీరు ఎన్ని కేసులు పెట్టిన వెనుకడుగు వేసేదిలేదని, రాష్ట్ర ప్రభుత్వ రాక్షస పాలనకు విసుగుచెంది అనేకమంది ప్రజలు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ రోజున తెలుగుదేశం పార్టీ ప్రధాన నాయకులు సమక్షంలో గండ్రేడులో గ్రామంలో దాదాపుగా 300 మంది వైసీపీ నుండి టీడీపీ లోకి జాయిన్ కావడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమిశ్ర గూడెంలో విజయవంతంగా వికసిత్ భారత్ సంకల్పం అవగాహన కార్యక్రమం

– సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా కృషి
– కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సహాయమంత్రి ఎస్పీ సింగ్ బఘేల్

నిడదవోలు,రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన లబ్ధిదారులకు అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని, ఇందు కోసం అధికారులు సమన్వయంతో పనిచేస్తు ప్రత్యేక ప్రణాళికతో అమలు చేయాలని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సహాయమంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ పిలుపునిచ్చారు. నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం నిర్విహించిన వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని లబ్దిదారులకు పథకాలను కేంద్రమంతి అందజేశారు. అనంతరం లబ్దిదారులుతో మంత్రి ముఖాముఖి సంభాషించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సహాయమంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో అన్ని రంగాల్లో భారత్ వికసిస్తోందని అన్నారు. ప్రధానమంత్రి గరిబ్ కల్యాణ్ అన్నాయోజన పథకం ద్వారా దేశంలోని 80 కోట్ల మంది పేదలకు బియ్యం, 11 కోట్ల మందికి ఉజ్వల పథకంలో భాగంగా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నామని చెప్పారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం ఆరుబయట మలవిసర్జన నిర్మూలించి మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి బఘేల్ వివరించారు. అనంతరం కేంద్ర సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన స్టాల్స్ను మంత్రి పరిశీలించి అమలుపై అధికారులతో మాట్లాడారు. అనంతరం లబ్దిదారులకు నూతన గ్యాస్కనెక్షన్లు, ఆధార్కార్డులు పంపిణీ చేశారు. ఈ యాత్ర దేశవ్యాప్తంగా నవంబర్ 24 నుంచి కొనసాగుతుందన్నారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు ఉన్న అవగాహన, అధికారుల పనితీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పాలనా యంత్రాంగం కృషికి ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు సబ్కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, అసిస్టెంట్ కలెక్టర్ సి.యశ్వంత్కుమార్ రెడ్డి, డీపీఓ మరియు నోడల్ అధికారి, జెవి. సత్యనారాయణ, డిఆర్డీవో పీడీ ఎన్.వీవిఎస్. మూర్తి, డిఏఓ ఎస్.మాధవరావు, డిఎస్ఓ బి. విజయబాస్కర్, స్వచ్ఛసంకల్ప కోఆర్డినేటర్ ఆర్మస్ట్రాంగ్, సర్పంచ్ దేశాబత్తుల జ్యోత్స్నప్రియాంక, వైస్ ఎంపీపీ వడల రత్నకుమారి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మినారాయణ, రేలంగి శ్రీదేవి, నియోజకవర్గ కన్వీనర్ బండి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మాట్ల వెంకట దుర్గారావు, జిల్లా నాయకులు పరిమి రాధా, వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

–కోటసత్తెమ్మను దర్శించుకున్న కేంద్ర సహాయ మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్: నిడదవోలు మండలంలోని తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోటసత్తెమ్మ అమ్మవారిని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్, ఛైర్మన్ దేవులపల్లి రవిశంకర్, ఈఓ బళ్ల నీలకంఠం(శివ)లు అమ్మవారి చిత్రపటాన్ని మంత్రి బఘేల్కు అందజేసి సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ జె.సోమరాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్లోనే సార్వత్రిక ఎన్నికలు

– ఫిబ్రవరి చివరలో లేదా మార్చి మొదటి వారంలో షెడ్యూల్
– ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కూడా ఏప్రిల్లో ఎన్నికలు

కాకినాడ, మేజర్ న్యూస్ : ఏప్రిల్ 16న ఎన్నికలు నిర్వహించాలని ఎలక్షన్ కమీషన్ రిఫరెన్స్ డేట్గా పెట్టుకుంది. ఈమేరకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రాలను సమాయత్నం చేస్తోంది. లోక్సభతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై ఈసీ కసరత్తు చేస్తోంది. ఏప్రిల్